ఈద్ ముబారక్

చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్ నియోజకవర్గాల్లో ముస్లింలు శనివారం భక్తిశ్రద్ధలతో రంజాన్ జరుపుకున్నారు. ఈసందర్భంగా ఈద్గా, మసీద్‌ల వద్ద సామూహికంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆయా గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు చెప్పారు. మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ వేడుకలు జరుపుకోవడం సంతోషకరమని పలువురు పేర్కొన్నారు. కుల,మత బేధం లేకుండా మనుషులంతా ఒక్కటే అని ఖురాన్ చెబుతోందని ముస్లిం మతపెద్దలు తెలిపారు. జమ్మికుంట మున్సిపల్ పరిధి, బిజిగిరిషరీఫ్ దర్గాలో రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

- సాక్షి నెట్‌వర్క్


చొప్పదండి: ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు


గన్నేరువరం: మైలారంలో రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకుంటున్న ముస్లింలు


జమ్మికుంట: ముస్లింలతో ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి


చిగురుమామిడి: ముస్లింలతో జెడ్పీటీసీ రవీందర్


తిమ్మాపూర్: నుస్తులాపూర్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేశ్


హుజూరాబాద్‌రూరల్: రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న హిందువులు

క్లుప్తంగా

బీఆర్ఎస్‌లో చేరిక


పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్

గంగాధర: మండలంలోని కొండాయిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ యువకులు శనివారం ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

చొప్పదండి: నియోజకవర్గంలో వడగండ్లు, ఈదురుగాలుల మూలంగా జరిగిన పంట నష్టాన్ని అంచనా వేయడానికి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఎమ్మెల్యే రవిశంకర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. శనివారం సాయంత్రం అకాల వర్షాలు, ఈదురుగాలుల సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. సమగ్ర నివేదిక రూపొందించి ప్రభుత్వానికి పంపించాలని సూచించారు.

జంగపల్లిలో ముగిసిన క్రికెట్ టోర్నీ


విజేత జట్లతో శ్రీనాథ్‌రెడ్డి, రామచంద్రం

గన్నేరువరం: క్రీడలతో మానసికోల్లాసం లభిస్తుందని యువజన సంఘాల అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకుడు అల్లూరి శ్రీనాథ్‌రెడ్డి అన్నారు. మండలంలోని జంగపల్లి గ్రామంలో నెలరోజులుగా నిర్వహించిన క్రికెట్ టోర్నిమెంట్ శనివారంతో ముగిసింది. ఫైనల్‌లో జంగపల్లి లెవన్, తిమ్మాపూర్ మండలం అల్గునూర్ లెవెన్ తలపడగా అల్గునూర్ జట్టు గెలుపొందింది. విన్నర్ జట్టుకు మొదటి బహుమతిగా శ్రీనాథ్ రెడ్డి రూ. 15 వేలతో పాటు ట్రోఫీని, రన్నర్ జట్టు బీజేపీ నాయకుడు అటికం రామచంద్రం రూ.8 వేలతో పాటు ట్రోఫీను అందజేశారు. యువత క్రీడలను సద్వినియోగం చేసుకుని జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించాలని కోరారు. క్రీడల్లో పాల్గొనే యువకులకు తనవంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు తాడూరి వంశీకృష్ణారెడ్డి, రంజిత్‌రెడ్డి, రాకేశ్, మధుకిరణ్ రెడ్డి, అంజి పటేల్, కర్ర సాయి, శ్రీధర్, సూరి, క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తైక్వాండో శిక్షణ శిబిరం

చొప్పదండి: పట్టణంలోని గీతా ఇంగ్లిష్ మీడియం స్కూల్, బాలుర ఉన్నత పాఠశాల్లో వేసవిలో తైక్వాండో శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నామని కోచ్ శ్రీగాధ సంతోశ్ తెలిపారు. శిబిరం ఏప్రిల్ 25 నుంచి మే 31 వరకు ఉదయం, సాయంత్రం వేళల్లో ఉంటుందని, ఎనిమిది నుంచి పదహారేళ్లోపు బాలబాలికలకు శిక్షణ ఇస్తామని, బాలికలకు మహిళా శిక్షకులు ఉంటారని, ఆసక్తి గలవారు 98669 96719 నంబర్ సంప్రదించాలని కోరారు.

మండుటెండలో చల్లగా..

- వేసవిలో దాహార్తిని తీర్చుతున్న మట్టికుండలు, రంజన్లు
- పెద్ద ఎత్తున జీవనోపాధిగా అమ్మకాలు
- మట్టిపాత్రల్లోని నీరు ఆరోగ్యానికి మేలంటున్న వైద్యులు

జమ్మికుంట: ఎండలు దంచికొడుతున్నాయి. ప్రజలు చల్లని పానీయాల వైపు ఆసక్తి కనబరుస్తారు. శీతల పానీయాలు, ఫ్రిడ్జ్ వాటర్ సేవిస్తారు. రెండు తాత్కాలిక ఉపశమనం మాత్రమే కలిగిస్తాయి. కానీ పేదోడి ఫ్రిడ్జ్‌గా పిలుకునే మట్టికుండ, రంజన్లలో నీరు దాహార్తి తీర్చడంతోపాటు, ఆరోగ్యానికి మేలు చేస్తుందనే విషయంలో సందేహం లేదు.

సండే స్పెషల్


అమ్మకానికి సిద్ధంగా మట్టికుండలు

కుండలు (లీటర్లు)	ధర
25	రూ. 450
20	రూ. 350
15	రూ. 300
10	రూ. 250
రంజన్లు	రూ.300 నుంచి
రూ. 350 వరకు లభిస్తున్నాయి.	

ఆరోగ్యంగా ఉండటానికి ..





మన పూర్వీకులు 'కుండ' కడుపు చల్లగా.. అంటూ నీటిని సేవించేవారు. వారు ఆరోగ్యంగా ఉండటానికి కుండలోని నీరు ఒక కారణంగా చెప్పొచ్చు. పల్లెల్లో కుండలు తయారు చేసేవారు. ఫ్రిడ్జ్, శీతలపానీయాలు లేని సమయంలో వేసవిలో కుమ్మరుల వద్దకు వెళ్లి కుండలు కొనుగోలు చేసేవారు. కుండలోని నీరు దాహార్తి తీర్చడంతోపాటు మలినాలను స్వీకరించి, స్వచ్ఛమైన నీటిని అందిస్తోంది. స్వల్ప, దీర్ఘకాలిక రోగాలు కుండలోని నీటితో నయమౌతాయని నానుడి. నాటి నుంచి నేటి వరకు ప్రజలు కుండపై ఆసక్తి చూపుతున్నారు. ఆధునిక పద్ధతుల్లో కుమ్మరులు కుండల తయారు చేస్తున్నారు. మార్కెట్‌లో జోరుగా అమ్మకాలు సాగుతున్నాయి. పేదోడి ఫ్రిడ్జ్‌లోని నీటికి వెలకట్టలేం. వేసవిలో ప్రతి ఒక్కరూ కుండలు కొనుగోలుకు మొగ్గుచూపడంతోపాటు మక్కువ చూపుతున్నారు.

ఆధునిక పద్ధతుల్లో తయారీ ..

ప్రజల ఆసక్తి అనుగుణంగా పలు రకాలుగా కుండలు, రంజన్లు తయారు చేస్తున్నారు. వివిధ డిజై న్లలో లభిస్తున్నాయి. కుండలకు నల్లాఉ అమర్చి సౌకర్యంగా నీటిని సేవించే విధంగా అందుబాటులో ఉన్నాయి. ఆదిలాబాద్ కుండలు, రంజన్లకు ప్రాముఖ్యత ఉంది. ఫ్రిడ్జి ఉన్న కుండ నీరు తాగేందుకు ప్రజలు ఆసక్తి కనబరుతున్నారు.

ముప్పై ఏళ్లుగా అమ్మకాలు



జమ్మికుంటలో ముప్పై ఏళ్లుగా కుండలు, రంజన్ల అమ్మకాలు సాగిస్తున్నా. రెండు నెలల పాటు సీజన్ కొనసాగుతుంది. సుమారు రూ. రెండు లక్షలకుపైగా వ్యాపారం సాగుతుంది. ఆదిలాబాద్ నుంచి కొనుగోలు చేస్తాం. రోజుకు వెయ్యి రూపాయలు వస్తాయి.

-పిట్టల చెన్నయ్య, కుండల అమ్మకం వ్యాపారి, జమ్మికుంట

ప్రతి వేసవిలో కొనుగోలు చేస్తా



ఇంట్లో ఫ్రిడ్జ్ ఉంది. కూరగాయలు, పాలు ఇతర వస్తువులు అందులో పెడుతున్నాం. ఫ్రిడ్జిలోని నీటితో దాహార్తి తీరినట్లు అనిపించదు. మట్టికుండలో నీటితో దాహం తీరి ఉపశమనంగా ఉంటుంది. ప్రతి వేసవిలో మట్టికుండ కొనుగోలు చేసి నీరు తాగుతుంటాం.

- మ్యాకల పద్మ, హౌజింగ్ బోర్డు కాలనీ, జమ్మికుంట

కుండనీటితో ఆరోగ్యం



ఫ్రిడ్జ్, చల్లని నీటితో నీటిలోని పోషకాలు తగ్గి గుండె కొట్టుకునే వేగం తగ్గుతుంది. జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. కానీ కుండనీరు శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. గొంతు నొప్పి రాకుండా, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. కుండనీరు ఆరోగ్యానికి మేలు.

- డాక్టర్ తిరుపతి, ఎంబీబీఎస్ డీఎన్‌బీ, సురక్ష హాస్పిటల్, జమ్మికుంట

రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దు


వీణవంకలో కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కౌశిక్‌రెడ్డి


గంగాధర: కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రవిశంకర్

వీణవంక: రైతులను ఇబ్బందులకు గురిచేస్తే మిల్లర్లపై తీవ్ర చర్యలు ఉంటాయని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి హెచ్చరించారు. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ప్రారంభించారు. రైతుల శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయమని, ఈ యాసంగిలో గుంట భూమి ఎండిపోలేదన్నారు. పీఏసీఎస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రాయిశెట్టి లత, ఉపసర్పంచ్ భానుచందర్, తదిరతరులు న్నారు.

చివరి గింజ కొనుగోలు చేస్తాం

హుజూరాబాద్‌రూరల్: రైతులు పండించిన చివరి గింజ కొనుగోలు చేస్తామని, అధికారులు ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలని, రైతులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని కౌశిక్ రెడ్డి అన్నారు. మండలంలోని కందుగుల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు దళారుల మాటాలు నమ్మి మోసపోవద్దని, అకాల వర్షాల నేపథ్యంలో టార్పాలిన్లు అందుబాటులో ఉంచామన్నారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాస్, జెడ్పీటీసీ పడిదం బక్కారెడి, ఉప సర్పంచ్ రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

మానకొండూర్‌రూరల్: రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని, దళారులకు అమ్మి మోసపోవద్దని సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు అన్నారు. శనివారం మండలంలోని వివిధ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఆందోళన చెందవద్దన్నారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ శేఖర్, సొసైటి చైర్మన్ ప్రదీప్‌రెడ్డి, వైస్ చర్మన్ సతీష్, సీఈఓ రవీందర్ వివిధగ్రామాల సర్పంచులు సుదర్శన్, పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

మద్దతు ధరకు కొనుగోలు

గంగాధర/రామడుగు: గంగాధర, రామడుగు మండలాల్లోని వివిధ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రారంభించారు. రైతులు పండించిన పంటను మద్దతు ధరకు కొనుగోలు చేస్తామన్నారు. రామడుగు సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మెన్ తిరుపతి ప్రారంభించారు. కొరుటపల్లి, పందికుంటపల్లి గ్రామాల్లో కేంద్రాలను ఎంపీపీ కలిగేటి కవితలక్ష్మణ్ ప్రారంభించారు.


మానకొండూర్‌రూరల్: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు

పొంచిఉన్న ప్రమాదం

- ప్రధాన రహదారుల పక్కన అసంపూర్తిగా కేబుల్ లైన్ గుంతలు
- ప్రాణాలు పోతేనే స్పందిస్తారా?
- పట్టించుకోని పాలకులు, అధికారులు

సైదాపూర్: సెల్ టవర్ల కేబుల్ లైన్ కోసం రోడ్డు పక్కన తవ్విన గుంతలు నెలల తరబడి పూడ్చక పోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతామని ఆందోళన చెందుతున్నారు. విచ్చలవిడిగా తవ్వడంతో రోడ్లు సైతం ధ్వంసం అవుతున్నాయి. అయినా పట్టించుకునే నాథుడు లేడు. గుంతలు తీసి అర్ధంతరంగా వదిలేస్తున్నారు. సైదాపూర్ నుంచి హుజూరాబాద్ ప్రధాన దారి పొడవునా అక్కడక్కడ మట్టికుప్పలు, గుంతలు అలాగే వదిలేశారు. వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. గుంతలు తీయించిన కాంట్రాక్టర్లు, అధికారులు పనులు అసంపూర్తిగా వదిలేయడంతో ప్రజలు మండిపడుతున్నారు. రాంచంద్రాపూర్ మూలమలుపు వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయి.


సైదాపూర్-హుజూరాబాద్ రోడ్డు రాంచంద్రాపూర్ వద్ద తవ్వి వదిలేసిసిన కేబుల్ గుంత

సంబంధిత అధికారులు స్పందించాలి

రోడ్డు పక్కన కేబుల్ కోసం తవ్విన గుంతలు పూడ్చాలి. లేదంటే వాహనదారులు ప్రాణాలకే ముప్పు. ఇప్పటికే మూడుసార్లు ప్రమాదాలు జరిగితే స్థానికులు ఆస్పత్రికి తరలించారు. ఇప్పటికైనా అధికారులు సంబంధిత అధికారులు స్పందించాలి.

– సుంకరి చక్రవర్తి, రాంచంద్రాపూర్

ధరిత్రీ దినోత్సవ అవగాహన ర్యాలీ


ర్యాలీలో పాల్గొన్న సంస్థల బాధ్యులు

కరీంనగర్‌కల్చరల్: ప్రపంచ ధరిత్రీ దినోత్సవాన్ని పురస్కరించుకొని సందర్భంగా శనివారం వికాస తరంగిణి, జెట్ ఆధ్వర్యంలో నగరంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మార్కెట్ రోడ్ వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ప్రారంభమైన ర్యాలీ ప్రకాశం గంజ్, టవర్‌సర్కిల్, రాజీవ్ చౌక్ మీదుగా తిరిగి వేంకటేశ్వరాలయం చేరుకుంది. కార్యక్రమంలో ఆయా సంస్థల బాధ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

వీణవంక: మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన గాజుల పోచయ్య ఇల్లు ఇటీవల కురిసిన వడగండ్ల వానకు పూర్తిగా ధ్వంసమైంది. వీణవంకకు చెందిన ట్యూరిటో, యుఫ్ టీవీ సీఈవో పాడి ఉదయానందన్‌రెడ్డి రూ.ఐదువేల ఆర్థిక సాయం చేయగా శనివారం ఆయన అనుచరులు పోచయ్యకు అందించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ దాసారపు ప్రభాకర్, మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య, వెన్నంపల్లి నారాయణ, గాజుల సమ్మయ్య, అమృత ప్రభాకర్, దాసారపు లోకేశ్, వంశీకృష్ణ, పస్తం కుమార్, తాళ్లపల్లి కుమారస్వామి, చిన్నాల శ్రీకాంత్, రాజశేఖర్, ప్రశాంత్ ఉన్నారు.

నియామకం


ఎన్నికైన సొసైటీ సంఘం డైరెక్టర్లు

మానకొండూర్‌రూరల్: మండలంలోని లక్ష్మీపూర్‌లో శనివారం గొర్రెల పెంపకందారుల సహకార సంఘం ఎన్నికలు నిర్వహించారు. చుక్క రాజమల్లును అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కూకట్ల రమ కార్యదర్శిగా, ఎర్ర బుచ్చయ్య, కాల్వ రవి, గుండి మల్లేష్, రమేష్, చుక్క జయ డైరెక్టర్లుగా నియామకమయ్యారని ఎన్నికల నిర్వహణ అధికారి కరణ్‌కుమార్ తెలిపారు.

ఆధ్యాత్మికం

27నుంచి శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

వీణవంక: మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు 27నుంచి మే 6వ తేదీ వరకు నిర్వహించనున్నామని ఆలయ అర్చకులు సతీశ్ శర్మ తెలిపారు. శనివారం ఆలయ ఆవరణలో బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరించారు. 27నుంచి 29వరకు అధ్యయనోత్సవాలు, మే 1న స్వామివారి కల్యాణ మహోత్సవం, 3న శతకలశాభిషేకం, 4న కుంకుమార్చన, 5న శకటోత్సవం, 6న రథోత్సవం, మొక్కులు చెల్లించుట, మహాఅన్నదానం ఉంటుందని, బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో గోవిదం స్వాములు దామోదర్, నరేశ్‌గౌడ్, రమేశ్, శ్రీనివాస్, రవి, విశ్వంభర్, తిరుపతి ఉన్నారు.

హన్‌మాన్ అర్ధమండల దీక్ష మాలధారణ


జమ్మికుంట: మాలధారణ చేస్తున్న అర్చకులు

జమ్మికుంట: మున్సిపల్ పరిధి మారుతినగర్‌లోని శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు సముద్రాల ప్రసాదచార్యులు శనివారం హన్‌మాన్ అర్ధ మండల దీక్ష మాలధారణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు పొనగంటి మల్లయ్య మాట్లాడుతూ...మాలధారణతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని, చెడు వ్యసనాలు దూరమౌతాయని తెలిపారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన 350 మంది భక్తులకు అర్ధ మండల దీక్ష మాలధారణ చే శారు. ఆంజనేయస్వామి దేవాలయం శ్రీరామ నామస్మరణతో మారుమోగింది. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుల, మాలధారణ స్వాములు పాల్గొన్నారు.

చిగురుమామిడి: చిగురుమామిడి శివారులోని పాంబండ శ్రీ పంచముఖాంజనేయస్వామి ఆలయం హన్‌మాన్ భక్తులతో కిటకిటలాడింది. శనివారం చాలా మంది భక్తులు మాలధారణ స్వీకరించారు. ఈసందర్భంగా భక్తుల శ్రీరామ నామస్మరణతో ఆలయం ప్రాంగణం మారుమోగింది. చిగురుమామిడితోపాటు చుట్టు పక్కల గ్రామాల నుంచి దాదాపు వంద మంది భక్తులు శ్రీ హమేశ్ స్వామీజీ చేతుల మీదుగా మాలధారణ స్వీకరించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

వైభవంగా కల్యాణోత్సవం

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నంలో జీయర్ స్వామి కల్యాణోత్సవం శనివారం రాత్రి వేదపండితులు వైభవంగా నిర్వహించారు. కల్యాణ వేడుకల్లో భక్తులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.